ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 31.12.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆదేశాలతో రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల్లో 713 కోట్ల రూపాయలను ఆర్థిక శాఖ అధికారులు ఈ రోజు విడుదల చేశారు.

2. వచ్చే ఏప్రిల్ నుండి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు.

3. 2026 నూతన సంవత్సరం ప్రజలందరికి ఆరోగ్యం, శ్రేయస్సు కలిగిస్తూ ఆకాంక్షలు నెరవేర్చాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆకాంక్షించారు.

4. ఈ రాత్రి జరిగే నూతన సంవత్సర వేడుకలు సజావుగా జరిగేలా పోలీసు శాఖ రాష్ట్రవ్యాప్తంగా పలు ఆంక్షలు విధించింది.

-----------------------------------

**గవర్నర్**

2026 సంవత్సరం ప్రజలందరికీ ఆరోగ్యం, శ్రేయస్సు కలిగిస్తూ.. ఆకాంక్షలను నెరవేర్చాలని, శాశ్వత ఆనందాన్ని తీసుకురావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గవర్నర్ ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి ద్వారా అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా వికసిత్ భారత్ దార్శనికతకు ప్రతిఒక్కరూ కట్టుబడి ఉండాలని కోరారు.

**జీఎస్**

-----------------------------------

**భట్టి విక్రమార్క**

ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆదేశాలతో రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల్లో 713 కోట్ల రూపాయలను ఆర్థిక శాఖ అధికారులు ఈ రోజు విడుదల చేశారు. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల 700 కోట్ల రూపాయల చొప్పున విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

**జీఎస్**

----------------------------------

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలో ఈరోజు 15 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో ప్రతి గ్రామానికి అవసరమైన రోడ్లు, మౌళిక సదుపాయాల కల్పన చేస్తామన్నారు. అలాగే వచ్చే ఏడాది  ఏప్రిల్ నుండి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులు ఇస్తామన్నారు.

**పీటీసీ – ఖమ్మం**

-----------------------------------

**మంత్రి పొన్నం ప్రభాకర్**

రవాణా శాఖ ఆద్వర్యంలో రేపటి నుండి జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో  అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలు  పాల్గొనాలని తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తామని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు హామీ పత్రం ఇవ్వాలని అన్నారు.

**జీఎస్**

--------------------------------

**మంత్రి సీతక్క**

ములుగు జిల్లా ఏటూరు నాగారం వైల్డ్ లైఫ్ లోని తాడ్వాయి హట్స్, రెండు సఫారీ వాహనాలను మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. మేడారం నార్లపూర్ నూతన పోలీస్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...

**బైట్ మంత్రి సీతక్క**

**పీటీసీ - ములుగు**

**--------------------------------------**

**పరీక్షా పే చర్చ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన 'పరీక్షా పే చర్చ' ఒక చారిత్రాత్మక మైలురాయిని అధిగమించింది. నిన్నటి వరకు మూడు కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. ఈ కార్యక్రమానికి వచ్చిన స్పందన, దీనిని ప్రజా ఉద్యమంగా నిరూపిస్తోందని విద్యా మంత్రిత్వ శాఖ పేర్కొంది. దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అపూర్వమైన రీతిలో పాల్గొనడం, ఈ కార్యక్రమానికి పెరుగుతున్న ప్రజాదరణను ప్రతిబింబిస్తోంది.

**ఎస్ఎస్డీ**

**--------------------------**

**వికసిత భారత్ జీ రామ్ జీ బిల్లు**

వికసిత భారత్ జిరామ్ జి బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలపడం పై మహబూబాబాద్ జిల్లా రైతు గోవర్ధన్ ఆనందం వ్యక్తం చేశారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

**బైట్ : గోవర్ధన్... రైతు**

**పీటీసీ – మహబూబాబాద్**

**-----------------------**

**Production:**

ఈ ఏడాది కాలం దేశ అభివృద్ధి ప్రయాణంలో కీలక అధ్యాయంగా నిలిచింది. పాలనా విధానాలు ప్రగతిగా, .... సంకల్పం ప్రభావంగా మారిన కాలం ఇది. 'సంస్కరణల సంవత్సరం' -2025 సీరీస్ లో ప్రపంచ కొత్త ఉత్పత్తి కేంద్రంగా దేశం ఎలా ఆవిర్భవించిందో ఒక నివేదిక విందాం.

**Voicecast:**

ఈఏడాది దేశ పారిశ్రామిక, ఆర్థిక ప్రస్థానంలో 7.8 శాతం అంచనా వృద్ధితో ఒక నిర్ణయాత్మక స్థాయికి చేరింది. పెరుగుతున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, విస్తరిస్తున్న పారిశ్రామిక సామర్థ్యంతో దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌గా, ప్రధాన ప్రపంచ ఉత్పత్తి కేంద్రంగా స్థిరపడింది. దేశపు మొదటి టెంపర్డ్-గ్లాస్ తయారీ కర్మాగారం ఈ ఏడాది నోయిడాలో ప్రాంరంభమ్ అయింది. ఇప్పుడు దేశం సంక్లిష్టమైన ఉత్పత్తులను తయారు చేయడం ప్రారంభించిందని నిరూపించింది. అలాగే, ఇంధన రంగంలో, దేశం 100 GW సౌర తయారీ సామర్థ్యాన్ని చేరుకోవడంతో ఒక ప్రధాన మైలురాయిని సాధించింది.

**(బైట్- నరేంద్ర మోదీ)**

దేశీయ విమానయాన రంగంలో ఈ ఏడాది 2 వేల పైగా కొత్త విమానాల్తో 2030 నాటికి 63 కోట్ల మంది ప్రయాణీకుల అంచనా తో విమానయాన తయారీ రంగం కూడా ఊపందుకుంది దేశ పారిశ్రామిక పురోగతి లక్షలాది మందికి ఉపాధిని కల్పించింది. ఒక్క ఎలక్ట్రానిక్స్ రంగమే సుమారు 25 లక్షల ఉద్యోగాలు కల్పించింది. దేశం ప్రపంచంలోని అత్యంత కీలక ఉత్పత్తి, ఎగుమతి ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా అవతరించింది.

**MSL**

**------------------------------**

**ఎస్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని విస్తరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన డీలిమిటేషన్ డ్రాఫ్ట్ పై భారతీయ జనతా పార్టీ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. బీజేపీ డీలిమిటేషన్ పర్యవేక్షణ కమిటీ సభ్యులు ఈ రోజు జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసి ఈ ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మాజీ శాసన సభ్యులు డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మాట్లాడుతూ...

**బైట్ ఎస్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్**

**జీఎస్**

----------------------

**గద్దె దుర్గారావు**

ఆకాశవాణి సీనియర్ న్యూస్ రీడర్ గద్దె దుర్గారావు ఈరోజు పదవీ విరమణ చేశారు. 30 సంవత్సరాలకు పైగా న్యూస్ రీడర్ గా సేవలందించిన దుర్గారావు ఆకాశవాణి న్యూఢిల్లీ న్యూస్ సర్వీసెస్ డివిజన్ లో 1994లో తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. అనంతరం హైదరాబాద్, విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగాల్లో కూడా పని చేశారు. ఢిల్లీ తెలుగు వార్తా విభాగం అధిపతిగా పని చేసి, హైదరాబాద్ కి తెలుగు న్యూస్ యూనిట్ తరలింపులో కీలక పాత్ర పోషించారు. ప్రవృత్తి పరంగా చిత్రకారుడు అయిన దుర్గారావు, తెలుగు భాషపై పట్టు, అభిమానంతో, వార్తల అనువాదంలో అత్యున్నత ప్రమాణాలు పాటించారు. తన వార్తా పఠనంతో లక్షలాది మంది శ్రోతల అభిమానాన్ని సంపాదించుకున్నారు. అనేక పురస్కారాలు పొందారు. ఈరోజు పదవీ విరమణ చేసిన గద్దె దుర్గా రావుకు ఆకాశవాణి సిబ్బంది శుభాకాంక్షలు తెలియచేశారు.

**డెస్క్**

-------------------------

**ఈటల రాజేందర్**

కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన సుచిత్ర సెంటర్ రైల్వే స్టేషన్ మొదలు పెట్టి యేడాదిన్నర అవుతున్నా.. నిరుపయోగంగా ఉండడం పట్ల లోక్ సభ సభ్యులు ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్టేషన్ పూర్తి స్థాయిలో ప్రజలకు వినియోగంలోకి రావడానికి ఏం చేయాలో నివేదిక తయారు చేసి ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు.

**జీఎస్**

-----------------------

**వాతావరణం**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శీతక గాలులు వీస్తున్నాయని వాతావరణ కేంద్రం తెలియజేసింది. వచ్చే రెండు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల వరకు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికను జారీ చేసింది.

**పీఎస్**

----------------------------

**CBSE పరీక్షలు**

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (CBSE) 10, 12వ తరగతి సవరించిన బోర్డు పరీక్షల తేదీలను ప్రకటించింది. వచ్చే ఏడాది మార్చి 3వ తేదీన జరగాల్సిన 10వ తరగతి పరీక్ష మార్చి 11వ తేదీన జరుగుతుంది. మార్చి 3వ తేదీన జరగాల్సిన 12వ తరగతి పరీక్ష ఏప్రిల్ 10వ తేదీకి మార్చారు. పరిపాలనా కారణాల వల్ల తేదీలను మార్చినట్లు బోర్డు తెలిపింది. ఈ సమాచారాన్ని సంబంధిత విద్యార్థులు, తల్లిదండ్రులందరికీ తెలియజేయాలని CBSE పాఠశాలలను కోరింది.

**ఎస్ఎస్డీ**

----------------------------

**నూతన సంవత్సర వేడుకలు**

ఈరోజు రాత్రి జరిగే నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ రాష్ట్రవ్యాప్తంగా ఆంక్షలు విధించింది. రాజధాని నగరం హైదరాబాద్ సహా అన్ని జిల్లాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఇప్పటికే నిఘా వ్యూహాలు రూపొందించింది. ప్రధానంగా ఈ రోజు రాత్రి మద్యం తాగి వాహనాలు డ్రైవింగ్ చేసే వారిని అడ్డుకునేందుకు ఎక్కడికక్కడ డ్రంక్ అండ్ డ్రైవ్ ల ద్వారా బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధమైంది. హైదరాబాద్ లోకి వచ్చే అన్ని ప్రైవేటు వాహనాలను ఔటర్ రింగ్ రోడ్ మీదుగా మళ్లించాలని పోలీసులు సూచించారు.

**డెస్క్**

-----------------------------------

**జోగులాంబ గద్వాల - యూరియా**

యాసంగి సీజన్లో రైతులకు అవసరమైన ఎరువుల నిల్వలు ఉన్నాయని, కొరత లేకుండా సరఫరా చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్ తెలిపారు.

**పీటీసీ - జోగులాంబ గద్వాల**

------------------------

**రాజన్న సిరిసిల్ల - యూరియా**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, కలెక్టర్ గరిమ అగర్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎరువులను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.

**పీటీసీ - రాజన్న సిరిసిల్ల**

---------------------------